TELTEL12233

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : జి.శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 17 శనివారం, నవంబర్ 09 2024, పేజీలు - 4 వెల : 2/-

PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH



- టిటిడి తరహాలో యాదగిరిగుట్ట బోర్డు
- అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ
- స్వామిని దర్శించుకున్న సీఎం రేవంత్ రెడ్డి

# ఇక యాదాద్రి కాదు.. యాదగిరి గుట్టనే

**యాదగిరిగుట్ట,నవంబర్8:** ఇకపై అన్ని రికార్డుల్లో యాదాద్రి బదులు యాదగిరిగుట్టగా వ్యవహారం లోకి తీసుకురావాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలోనే యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. తన పుట్టిన రోజును పురస్కరించుకుని యాదాద్రి జిల్లా పర్యటనలో భాగంగా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు మర్యాదలతో స్వాగతించారు. పూర్ణకుంభ స్వాగతంతో అర్చకులు స్వాగతించారు. అనంతరం స్వామి పూజలో పాల్గొన్నారు. అనంతరం స్వామి తీర్థప్రసాదాలు అందించి, వేదాశీర్వచనం చేశారు. తరవాత ఆలయ అభివృద్ధిపై నిర్వహించిన సమీక్షలో సీఎం పలు అంశాలపై నిర్ణయం తీసుకున్నారు. టెంపుల్ బోర్డు ఏర్పాటు చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలు, విధివిధానాలు రూపొందించాలని ఆదేశించారు. యాదగిరిగుట్ట బోర్డుకు తితిదే స్థాయిలో ప్రాధాన్యత ఉండేలా అధ్యయనం చేసి టెంపుల్ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. గోశాలలో గోసంరక్షణకు ప్రత్యేక పాలసీ తీసుకురావాలని అధికారులకు సూచించారు. గోసంరక్షణకు అవసరమైతే టెక్నాలజీని ఉపయోగించుకోవాలని సూచించారు. కొండపై నిద్ర చేసి మొక్కులు తీర్చుకునేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. విమాన గోపురానికి బంగారు తాపడం పనులను వేగవంతం చేయాలన్నారు. బ్రహ్మోత్సవాల నాటికి బంగారు తాపడం పనులు పూర్తి చేయాలన్నారు. ఆలయ అభివృద్ధికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ పనులను పూర్తి చేయాలని చెప్పారు. అందుకు అవసరమైన నిధులను మంజూరు చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఆలయానికి సంబంధించి పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాల్సిందేనని అధికారులకు తేల్చి చెప్పారు. మరో వారం రోజుల్లో పూర్తి వివరాలు, ప్రతిపాదనలతో రావాలని ఆదేశించారు. పెండింగ్ పనులు, ఇతర అంశాలపై పూర్తిస్థాయి నివేదిక అందించాలన్నారు. మొత్తంగా యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధిపై వివరాలు 2లో



## కాంగ్రెస్‌ను దేశం పూర్తిగా తిరస్కరించింది

- మహా ప్రచారంలో ప్రధాని మోడీ

**నాసిక్,నవంబర్8:** కాంగ్రెస్ పార్టీని యావత్ దేశం పూర్తిగా తిరస్కరించిందని ప్రధాని మోడీ మరోమారు ఘాటుగా విమర్శించారు. అందుకు ఆ పార్టీ చర్యలే కారణమని మోడీ అన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ పార్టీ ఇప్పుడు ఆల్ ఇండియా కాంగ్రెస్ కాదన్న మోదీ.. పరాన్నజీవి పార్టీగా మారిందని ఎద్దేవా చేశారు. ఊత కర్రల సాయంతోనే మనుగడ సాగిస్తోందని విమర్శించారు. శుక్రవారం నాసిక్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ప్రధాని ప్రసంగించారు. మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, బిహార్, ఝార్ఖండ్.. ఇలా ఏ రాష్ట్రంలో చూసినా కాంగ్రెస్ పార్టీ ఇతర పార్టీలపై ఆధారపడే పోటీచేసే పరిస్థితి ఉందన్నారు. కాంగ్రెస్, దాని మిత్ర పక్షాలు ఉన్న చోట కుంభకోణాలేనంటూ విరుచుకుపడ్డారు. ఈ పార్టీలేవీ రాజ్యాంగం, కోర్టులు, ప్రజల మనోభావాలను సైతం పట్టించుకోవన్నారు. కేవలం షో చేయడానికే కాంగ్రెస్ నేతలు రాజ్యాంగం పుస్తకాన్ని జేబుల్లో పెట్టుకొని తిరుగుతుంటారని ఎద్దేవా చేశారు. తన నాయకత్వంలో ఏర్పాటైన ఎన్డీయే ప్రభుత్వ హయాంలో 25 కోట్ల మంది ప్రజలకు పేదరికం నుంచి విముక్తి కల్పించామన్నారు.

## సీఎం స్థాయిని దిగజారుతున్న రేవంత్‌రెడ్డి

- తనను అరెస్టు చేయాలని శతవిధాలుగా ప్రయత్నాలు
- మేఘా కృష్ణారెడ్డికి అనుకూలంగా సీఎం శైలి : మాజీ మంత్రి కేటీఆర్



**హైదరాబాద్, నవంబర్ 8 :** సీఎం రేవంత్‌రెడ్డి తనను అరెస్ట్ చేయించేందుకు ఉవ్విళ్లూరుతున్నాడని విమర్శించారు. మేఘా కృష్ణారెడ్డికి అనుకూలంగా సీఎం వ్యవహార శైలి ఉందని అన్నారు. ఈ విషయమై ఎక్స్ వేదికగా రేవంత్‌రెడ్డికి కేటీఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు. 'దమ్ముందా..?' అంటూ పలు ప్రశ్నలు వేశారు. 'మేఘా కృష్ణారెడ్డిని సుంకిశాల ఘటనలో బ్లాక్ లిస్ట్ చేసే దమ్ముందా..?' అని ప్రశ్నించారు. 'మేఘా కృష్ణారెడ్డిని అరెస్ట్ చేసే దమ్ముందా..?' అని ఎక్స్ వేదికగా క్వశ్చన్ చేశారు. 'దమ్ముందా ఆ ఆంధ్రా కాంట్రాక్టర్‌ను ఆయన ఈస్టిండియా కంపెనీని కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ నుంచి తీసివేయడానికి..? దమ్ముందా లేదా..?' అంటూ ప్రశ్నలు సంధించారు. 'సీఎం అయ్యి ఉండి మేఘాకు గులాంగిరీ చేస్తున్నావా..?' అని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ లోపాల వివరాలు 2లో

## బీజేపీ తీరుతో దేశం సర్వనాశనం

- రాహుల్‌గాంధీ తీవ్ర విమర్శలు




## సబ్ కమిటీలు చురుకుగా పని చేయాలి

- మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి




## సీఎం రేవంత్‌కు ప్రధాని మోదీ శుభాకాంక్షలు



**హైదరాబాద్, నవంబర్ 8 :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రధాని మోదీ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆయనకు ఆయురారోగ్యాలు కలగాలని ప్రార్థిస్తున్నట్లు ఎక్స్ వేదికగా వెల్లడించారు. ప్రధాని మోదీ పోస్టుకు సీఎం రేవంత్ స్పందించారు. మీ విషెస్‌కు ధన్యవాదాలు అని పేర్కొన్నారు. కాగా, ముఖ్యమంత్రిగా తొలి పుట్టినరోజును జరుపుకుంటున్న రేవంత్ రెడ్డి మరికాసేపట్లో యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారిని దర్శించుకోనున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేస్తారు. అనంతరం మూసీ పరీవాహక ప్రాంతాల్లో పర్యటించి రైతులతో మాట్లాడుతారు. మూసీ పునరుజ్జీవ యాత్రను ప్రారంభిస్తారు. సాయంత్రం 4.30 గంటలకు బహిరంగ సభలో పాల్గొంటారు.

## ములాకత్ రాజకీయాలతో రేవంత్ బిజీ

**కేటీఆర్‌తో రేవంత్ కాంప్రమైజ్ : బండి సంజయ్**



**హైదరాబాద్, నవంబర్ 8 :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్, రేవంత్ కాంప్రమైజ్ అయ్యారని.. అందుకే మొన్నటి జన్వాడా కేసును గాలికి వదిలేశారంటూ విమర్శలు గుప్పించారు.

వివరాలు 2లో

## ఎమ్మెల్యేల అనర్హతపై హైకోర్టులో విచారణ

### - విచారణ 11కు వాయిదా వేసిన కోర్టు

**హైదరాబాద్,నవంబర్8:** తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హతకు సంబంధించిన కేసులో హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. అనంతరం కేసు విచారణను 11వ తేదీకి వాయిదా వేవారు. అసెంబ్లీ కార్యదర్శి దాఖలు చేసిన అప్పీల్‌పై సీజే ధర్మాసనం విచారణ చేపట్టింది. భారాస తరఫున సీనియర్ న్యాయవాది మోహన్‌రావు వాదనలు వినిపించారు. సింగిల్ జడ్జి తీర్పుపై అప్పీల్ చేసే అర్హత అసెంబ్లీ కార్యదర్శికి లేదన్నారు. అసెంబ్లీ కార్యదర్శి దాఖలు చేసిన అప్పీల్‌కు విచారణ అర్హత లేదన్నారు. అనర్హత పిటిషన్లపై స్పీకర్ సకాలంలో నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. ఈ మేరకు పలు కోర్టుల తీర్పులను మోహన్‌రావు చదివి వినిపించారు. వాదనలు విన్న ధర్మాసనం తదుపరి విచారణను 11కి వాయిదా వేసింది.

## జస్టిస్ చంద్రచూడ్‌కు ఘనంగా వీడ్కోలు

### - 10న పదవీ విరమణ చేయనున్న చీఫ్ జస్టిస్

**న్యూఢిల్లీ,నవంబర్8:** భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నవంబర్ 10న పదవీ విరమణ చేయనున్నారు. ఈ క్రమంలో శుక్రవారం ఆయనకు చివరి పనిదినం కావడంతో సుప్రీం ధర్మాసనం ఘనంగా వీడ్కోలు పలికింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రేపటి నుంచి సర్వోన్నత న్యాయస్థానం నుంచి తీర్పులు ఇవ్వలేనన్న మాట వాస్తవమని.. అయినప్పటికీ తాను వృత్తిపరంగా పూర్తి సంతృప్తిగా ఉన్నానని చెప్పారు. మరోవైపు సుప్రీం కోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా నియమితులలైన సంగతి తెలిసిందే. నవంబర్ 11న జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రమాణస్వీకారం చేయనున్నట్లు కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ ఇదివరకే వెల్లడించారు. 2025 మే 13 వరకు ఆయన సీజేఐగా కొనసాగనున్నారు.

## ప్రజావాణికి మొత్తం 471 దరఖాస్తులు

**హైదరాబాద్,నవంబర్8:** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 471 దరఖాస్తులు అందాయి. బిసి వెల్ఫేర్ శాఖకు సంబంధించి 156, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ కు సంబంధించి 87, విద్యుత్ శాఖ కు సంబంధించి 75, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 50 ప్రవాసి ప్రజావాణికి సంబంధించి 04, ఇతర శాఖలకు సంబంధించి 99 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డా.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి శ్రీమతి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

## మార్చురిలో మృతదేహంపై బంగారం చోరీ

**జోగులాంబ గద్వాల,నవంబర్8:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో దారుణం చోటు చేసుకుంది. మార్చురీలో మృతదేహంపై ఉన్న బంగారం చోరీకి గురైంది. గోనుపాడు దగ్గర రోడ్డు ప్రమాదంలో మెరిసా అనే మహిళ మృతి చెందింది. మృతదేహాన్ని కుటుంబ సభ్యులు దవాఖానలోని మార్చురీలో ఉంచారు. అయితే మృతదేహాన్ని భద్రపరిచే సమయంలో ఉన్న నగలు తర్వాత కనిపించలేదు.

## సీఎం స్థాయిని దిగజారుతున్న రేవంత్‌రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

ఎన్ని రోజులు కావాలి..?' అని నిలదీశారు. ఈ పోస్టుతోపాటు 'సుంకిశాల ఘటనలో కాంట్రాక్టర్‌పై చర్యలేవీ' అనే శీర్షికతో ప్రచురితమైన పత్రికా క్లిప్పింగ్‌ను కేటీఆర్ జత చేశారు.

## తెలంగాణలో బిసి కులగణన

### - నేటి నుంచి ఇంటింటి సర్వే

**హైదరాబాద్,నవంబర్8:** తెలంగాణ అసెంబ్లీలో బీసీ కులగణన 9వ తేదీ నుంచి ప్రారంభం కానుంది. నేటినుంచి ఇంటింటి సర్వే ద్వారా వివరాలు సేకరిస్తారు. దీనిపై మాట్లాడిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం.. కుల గణన చేస్తున్నామని చెప్పారు. ప్రతి ఇంటిని, కులాన్ని సర్వే చేసి.. ప్రజల ఆర్థిక స్థితి గతులు తెలుసుకుంటామని అన్నారు. సర్వేలో అన్ని వివరాలు పొందు పరుస్తామని.. సర్వ రోగ నివారిణిలా సర్వే ఉంటుందని పేర్కొన్నారు. దేశంలోని సంపద, రాజ్యాధికారం జనాభా దామాషా ప్రకారం దక్కాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. అందు కోసమే ఎన్నికల్లో హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే కుల గణన చేస్తామని చెప్పాం. రాష్ట్రవ్యాప్తంగా కులగణనతో పాటు సోషల్, ఎకానమిక్, ఎడ్యుకేషన్, పొలిటికల్, ఎలాయిమెంట్ అంశాలపై సర్వే చేస్తాం.

# ఇక యాదాద్రి కాదు..యాదగిరి గుట్టనే

(మొదటి పేజీ తరువాయి)

సీఎం రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అనంతరం మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అధికారులకు స్పష్టం చేశారు. బ్రహ్మోత్సవాల నాటికి బంగారు తాపడం పనులు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆలయ అభివృద్ధికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణను పూర్తి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఇందుకు అవసరమైన నిధులను వెంటనే మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆలయానికి సంబంధించి పెండింగ్ పనులు పూర్తి చేయాల్సిందేనని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. మరో వారం రోజుల్లో పూర్తి వివరాలు, ప్రపోజల్స్‌తో రావాలని అదేశించారు. ఆలయానికి సంబంధించి అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. పెండింగ్ పనులు, ఇతర అంశాలపై పూర్తిస్థాయి రిపోర్ట్ అందించాలని అన్నారు. ఇకనుంచి యాదాద్రి బదులుగా అన్ని రికార్డుల్లో యాదగిరిగుట్టగా వ్యవహారికంలోకి తీసుకురావాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. అంతకుముందు యాదాద్రి పుణ్యక్షేత్రాన్ని రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సందర్శించారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ఆలయ ఈవో భాస్కరరావు మంత్రులకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.తన పుట్టినరోజు సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి నేడు యాదాద్రికి రానున్నారు. ఈ నేపథ్యంలో ఆయనకు స్వాగతం పలికేందుకు ముందస్తుగా మంత్రులు అక్కడికి చేరుకున్నారు. సీఎం పర్యటన ఏర్పాట్లను వారు పరిశీలించారు.

## బీజేపీ తీరుతో దేశం సర్వనాశనం

### ● రాహుల్‌గాంధీ తీవ్ర విమర్శలు



**సిమ్లా, నవంబర్ 8 :** కేంద్రంలోని బీజేపీ సర్కారు తీరుపై లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ తీరువల్ల దేశం సర్వనాశనం అయ్యిందన్నారు. మణిపూర్ గురించి చెప్పాలంటే మణిపూర్‌ను వాళ్లు (బీజేపీ) పూర్తిగా తగులబెట్టారని విమర్శించారు. ఇప్పటికీ మణిపూర్ పాలకులు బీజేపీని తగులబెడుతూనే ఉన్నారని మండిపడ్డారు. మణిపూర్‌లో రోజుల తరబడి హింస చెలరేగినా కేంద్రం నిమ్మకు నీరెత్తినట్లుగా ఉన్నదని రాహుల్ గాంధీ మండిపడ్డారు. కనీసం దేశ ప్రధాన మంత్రి కూడా మణిపూర్‌ను సందర్శించలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. అన్ని రాష్ట్రాలు తిరుగుతున్న ప్రధాని మణిపూర్‌కు వెళ్లడం లేదంటే.. మణిపూర్ అంత దుస్థితిలో మరో రాష్ట్రం లేదని బీజేపీ ఒప్పుకున్నట్లేనని రాహుల్ అన్నారు.బీజేపీ వ్యవహారశైలివల్లే మణిపూర్ కొన్ని నెలలపాటు నిప్పుల కొలిమిలా రగిలిపోయిందని అన్నారు. జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇవాళ సిమ్‌దెగాలో ఏర్పాటు చేసిన సభలో రాహుల్‌గాంధీ ప్రసంగించారు. జార?ండ్‌లో ఈ నెల 13, 20 తేదీల్లో రెండు విడతల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నెల 23న ఓట్లను లెక్కించి ఫలితాలు వెల్లడించనున్నారు.

## సబ్ కమిటీలు చురుకుగా పని చేయాలి

### - మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి

**హైదరాబాద్, నవంబర్ 8:** తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం గొడుగు కింద కొనసాగే జర్నలిస్టుల ఆరోగ్య, ఇళ్ల స్థలాల, మహిళా సంక్షేమ, దాడుల వ్యతిరేక, సోషల్ అండ్ డిజిటల్ మీడియా, గ్రామీణ విలేకరుల సంక్షేమ, భావ స్వేచ్ఛ మేగజైన్ సబ్ కమిటీలు అంకితభావంతో చురుకుగా పనిచేయాలని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ , ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయు) జాతీయ అధ్యక్షులు, టీయూడబ్ల్యూజే సలహాదారు కె.శ్రీనివాస్ రెడ్డి సూచించారు. శుక్రవారం నాడు బషీర్ బాగ్ లోని టీయూడబ్ల్యూజే కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ అధ్యక్షతన జరిగిన సబ్ కమిటీ బాధ్యుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆయా కమిటీలు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తూ, యూనియన్ పట్ల జర్నలిస్టుల్లో విశ్వాసాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని శ్రీనివాస్ రెడ్డి సూచించారు. గత ఐదేళ్లుగా ఆరోగ్య కమిటీ సంతృప్తికరమైన సేవలందిస్తుందని ఆయన కితాబు ఇచ్చారు. జర్నలిస్టులకు ఆరోగ్య పథకం రూపకల్పనకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని, ఆ పథకం ప్రవేశపెట్టేంత వరకు నిమ్స్ ఆసుపత్రిలో జర్నలిస్టులు ఆరోగ్య సేవలు పొందాలని ఆయన తెలిపారు. అలాగే ఏ సొసైటీల్లో లేకుండా, ఇళ్ల స్థలాలకు నోచుకోని జర్నలిస్టుల సమగ్ర సమాచారాన్ని సేకరించేందుకు హౌసింగ్ కమిటీ కృషి చేయాలన్నారు. మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు జర్నలిస్టులకు ఇంటి స్థలాలను అందించే విషయంలో ప్రభుత్వం సానుకూలంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు దాడుల వ్యతిక కమిటీ అప్రమత్తంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. వృత్తిలో మహిళలు అనుభవిస్తున్న ప్రత్యేక సమస్యలను వెలికి తీసేందుకు మహిళా కమిటీ కృషి




చేయాలన్నారు. ఈ సమావేశంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రాంనారాయణ, ఐజేయు కార్యదర్శి వై.నరేందర్ రెడ్డి, ఆరోగ్య కమిటీ సలహాదారు డాక్టర్ ధనుంజేయ, కన్వీనర్ ఏ.రాజేష్, హౌసింగ్ కమిటీ కన్వీనర్ వి.వి.రమణ, మహిళా కమిటీ కన్వీనర్ పి.స్వరూప, గ్రామీణ విలేకరుల కమిటీ కన్వీనర్ గుడిపల్లి శ్రీనివాస్ లతో పాటు ఆయా కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

# కెటిఆర్‌కు మతి భ్రమించింది:మంత్రి పొంగులేటి

### అందుకే ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నాడు

**ఖమ్మం,నవంబర్8:** పచ్చకామెర్లు వచ్చినోడికి లోకమంతా పచ్చగా కనిపించినట్లు.. కేటీఆర్ మతి భ్రమించి మాట్లాడుతున్నాడని.. బాధ్యతాయుతమైన హోదాలో ఉన్న తమకు అతడి ప్రతి మాటకు స్పందించాల్సిన అవసరం లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై మంత్రి పొంగులేటి మరోసారి ఫైర్ అయ్యారు. శుక్రవారం ఆయన ఖమ్మం జిల్లాలో మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ లాగా తొండాట ఆడాలనే ఉద్దేశ్యం ఇందిరమ్మ ప్రభుత్వానికి లేదని అన్నారు. అమృత్ టెండర్లలో ఒక్క రూపాయి వర్క్ రాఘవ కన్స్ట్రక్షన్స్‌కు లేవని.. ఉంటే నిరూపించాలని కేటీఆర్‌కు ఛాలెంజ్ చేశారు. తప్పుడు ఆరోపణలు చేస్తోన్న కేటీఆర్‌కి సిగ్గుండాలని ఘాటు విమర్శలు చేశారు. కేబినెట్ మంత్రికి ఎలాంటి పవర్స్ ఉంటాయో తెలియని కేటీఆర్ పదేళ్లు ఎలా పని చేసాడో అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో తప్పు చేసిన ఎవరినైనా వదిలిపెట్టమని.. చిన్న దొరనైనా, పెద్దదొరనైనా వదిలిపెట్టమని హెచ్చరించారు. మేఘా కృష్ణా రెడ్డి కంపెనీ లేదా ఇంకొక కంపెనీకి బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఏ విధంగా రెడ్ కార్పెట్ వేశారో.. తెలంగాణ , దేశ వ్యాప్తంగా ప్రజలంతా గమనించారని.. ఆ వ్యాపారాలు చేసే సంస్థలు గమనించా యన్నారు. ఏ కంపెనీనైనా బ్లాక్ లిస్టులో పెట్టేందుకు అర్హులైతే ప్రభుత్వం తప్పకుండా బ్లాక్ లిస్టులో పెడుతుందని స్పష్టం చేశారు. ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ అనే క్లాజ్ తెలుసు, చట్టం ఏంటో తెలుసు.. అంత అమాయకంగా ఇక్కడ ఎవ్వరు లేరని.. తనతో సహా చట్టం విషయంలో ఎవరికి చుట్టాలు ఉండరని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎప్పుడు పెట్టని విధంగా.. ఇందిరమ్మ రాజ్యంలో రైతులకు కోసం రూ.72 వేల కోట్ల బ్డజెట్ పెట్టామని గుర్తు చేశారు. గత పదేళ్లు రాచరిక పరిపాలన చేసిన పెద్దలు.. అది పీకుతాం, ఇది పీకుతాం ప్రభుత్వాన్ని కూలుస్తాం అంటు ప్రగల్భాలు పలుకుతున్నారని ఘాటు విమర్శలు చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో కక్ష్య పూరిత రాజకీయాలు చేయమని చెప్పారు. రాష్ట్రంలో ఏ



రైతుకు ఇబ్బంది లేకుండా పంట మొత్తం కొనుగోలు చేయడంలో ప్రభుత్వం ఒక్క అడుగు కూడా వెనక్కి వేయబోదని అన్నారు. గత పదేళ్లు పరిపాలించిన బీఆర్ఎస్ చేయలేనిది ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ చేస్తుందన్నారు. ప్రతిపక్షాలు మంచి సూచనలు చేస్తే ప్రభుత్వం స్వీకరించడానికి సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.

# ములాకత్ రాజకీయాలతో రేవంత్ బిజీ

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ.. రేవంత్‌తో కేటీఆర్ ములాకత్ రాజకీయాలు నడిపిస్తున్నారని.. తెలంగాణలో యాక్టివ్ సీఎం కేటీఆర్ అంటూ సెన్సేషనల్ కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటై బీజేపీని మీడియాలో లేకుండా చూస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీలో ఆ పార్టీ గురించి ఆలోచించే వారెవరూ లేరన్నారు. కాంగ్రెస్‌ను గద్దె దింపే దమ్ము బీఆర్ఎస్‌కు లేదని అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉంటారో పోతారో అనే భయం కేటీఆర్‌కు ఉందన్నారు. ప్రజా సమస్యల మీద కేసీఆర్ స్పందించడం లేదని.. కేటీఆర్ బామ్మర్ది అరెస్ట్ అయితే అధికారులకు ఫోన్ చేస్తారా అంటూ మండిపడ్డారు. కేటీఆర్ బామ్మర్ది మీద కేసు అయితే ఎమ్మెల్యేలు అంతా వెళ్తారని.. కానీ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై కేసు నమోదు అయితే మాత్రం వారిని పరామర్శించరన్నారు. అభ్యర్థి లేదు కాబట్టే ఎమ్మెల్సీ ఎన్నికలకు బీఆర్ఎస్ దూరంగా ఉంటుందంటూ వ్యాఖ్యలు చేశారు. సర్పంచ్‌లు, ఆటో వాళ్ల పొట్ట కొట్టింది బీఆర్ఎస్సే అని.. మళ్ళీ వీరే వారి పట్ల సానుభూతి చెప్పేందుకు వెళ్తే వారు నమ్ముతారా అని నిలదీశారు. అందుకే కేటీఆర్‌ను అడ్డుకుంటున్నారన్నారు. ఆందోళనకారులు కూడా ఆలోచించాలన్నారు. బీఆర్ఎస్ వాళ్ళను ఉద్యమాలకు పిలిస్తే మీరే నష్టపోతారన్నారు. బీఆర్ఎస్‌లో హరీష్ రావు ఎంతో కొంత క్రెడిబులిటీ కలిగిన నాయకులని.. అయితే కేటీఆర్ అహంకారి అంటూ వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ తమాషాలు మానేయాలని హితవుపలికారు. ప్రధాని గురించి కూడా ఏకవచనంతో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అక్రమంగా సంపాదించిన డబ్బు వల్లే అహంకారం పెరిగిందని.. ఆయన కళ్ళు నెత్తికెక్కాయంటూ విరుచుకుపడ్డారు. బండి సంజయ్, రేవంత్ ఒక్కటేనని సోషల్ మీడియా ద్వారా కేటీఆర్ నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. " కేటీఆర్ గత చరిత్ర ఏంటి.. గతంలో నీవు మీ నాన్న చేసిన వ్యాపారం ఏంటి. ఇన్ని ఆస్తులు ఎలా వచ్చాయి. కేటీఆర్‌కు రాజ్‌భవన్ అంటే గౌరవం లేదు.

## నిరుద్యోగులపై సైబర్ నేరగాళ్ల వల

### - ఉద్యోగాల పేరుతో భారీగా వసూళ్లు - కంబోడియా తరలించి సైబర్ నేరాల ఉచ్చులోకి దింపేపని

**హైదరాబాద్,నవంబర్8:** తెలంగాణలో సైబర్ క్రైమ్ నేరాల కోసం ఓ ముఠా నిరుద్యోగులకు వల వేసి కంబోడియా తరలిస్తుంది. కంబోడియాలో ఉద్యోగాల పేరిట చేర్చుకున్న తర్వాత వారిని బలవంతంగా సైబర్ క్రైమ్ నేరాలు చేయాలని బలవంతం చేస్తారు. ఈ క్రమంలోనే ఓ బాధితుడు చిక్కుకోగా అతడి నుండి అసలు విషయం వెలుగులోకి వచ్చింది. సిరిసిల్లకు చెందిన ఓ యువకుడిని ఉద్యోగం పేరిట ఆ ముఠా కంబోడియా పంపింది. కంబోడియా చేరుకోగానే చైనాకు చెందిన సైబర్ క్రైమ్ ముఠాలకు యువకుడిని అప్పజెప్పారు. ప్రాసెసింగ్ ఫీజు, రిజిస్ట్రేషన్ ఫీజు, వీసాఫీజు అంటూ కంబోడియాకు పంపేముందు ఆ ముఠా యువకుడి నుండి లక్ష నలభై వేలు వసూలు చేసింది. అయితే, కంబోడియా చేరుకోగానే యువకుడి వద్ద పాస్ పోర్టును లాక్కుని సైబర్ నేరాలు చేయాలంటూ ఒత్తిడి తెచ్చారు. దీంతో ఆ బాధిత యువకుడు తల్లిదండ్రులకు సమాచారం అందించాడు.

## 33 కేవీ విద్యుత్ లైన్ల మరమ్మతుల వల్ల శనివారం కరెంట్ సరఫరాలోఅంతరాయం

**మన ప్రజా ప్రతినిధి కొండపాక..** మండలంలోని సబ్ స్టేషన్ పరిధిలో కొండపాక, జప్తి నాచారం, రవీంద్ర నగర్, విశ్వ నాథ్ పల్లి, దమ్మక్క పల్లి, మర్పడగ సబ్ స్టేషన్ ల పరిధిలో సిరిసిన గండ్ల, మర్పడగ, గిరాయి పల్లి, నాగి రెడ్డి పల్లి ఖమ్మం పల్లి గ్రామాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2:30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని కొండపాక ఏఈ సత్యం ఒక ప్రకటనలో తెలిపారు. కావున ప్రజలు సహకరించాలని కోరారు.

## కుకునూర్ పల్లి పోలీస్ స్టేషన్ ను తనకి చేసిన ఏసీపీ



**మన ప్రజా ప్రతినిధి కొండపాక/కుక్కునూరు పల్లి మండల్..** కుకునూర్ పల్లిపోలీస్ స్టేషన్ ను శుక్రవారం రోజు ఉదయం 10 గంటలకు ఆకస్మికంగా తనఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు గజ్వేల్ ఏసీపీ పురుషోత్తం రెడ్డి,ఇందులో భాగంగా రోడ్డుపై జరుగుతున్న ప్రమాదాల నివారణ కొరకు రహదారి కూడళ్ల వద్ద ట్రాఫిక్ సిగ్నల్ ని ఏర్పాటుచేయాలని,తరచూప్రమాదాలు జరుగుతున్న స్థలంలో బారీ కేడ్స్ ఏర్పాటు చేసుకోవాలని దొంగతనాల నివారణకై గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, సైబర్ నేరాలకు గురికాకుండా గ్రామాలలో సైబర్ అవేర్నెస్ ప్రోగ్రామ్స్ నిర్వహించాలని ఎస్సై శ్రీనివాస్, పోలీస్ సిబ్బందికి ఆదేశించారు.

## మానవతారాయ్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ నవంబర్ 08.** ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలోని స్థానిక మానవతారాయ్ క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రామిశెట్టి సుబ్బారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా ఐ.కృష్ణ,ఫజల్ బాబా,బచ్చు వెంకటేశ్వరరావు కేక్ కట్ చేసి అందరికీ పంచిపెడుతూ వేడుకలు ఉత్సాహంగా జరిపారు. అనంతరం కార్యకర్తలు రేవంత్ రెడ్డి అభిమానులను ఉద్దేశించి రామిశెట్టి ప్రసంగిస్తూ టిపిసిసి అధ్యక్షుడు గా ఉండి పదేళ్ల కేసీఆర్ నియంతృత్వ పాలనకు చరమగీతం పాడి కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనను తీసుకురావడంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కృషి అభినందనీయమని, కోట్లాది తెలంగాణ రాష్ట్ర ప్రజల అభిమానాన్ని చూరగొన్న నాయకుడు తెలంగాణ కాంగ్రెస్ తొలి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అని కొనియాడారు.. తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతూ ప్రజల అభిమానాన్ని చూరగొంటూ ,ఇలాంటి మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు.యాదాద్రి జిల్లాలో తన పుట్టినరోజు సంద ర్భంగా చేపట్టిన మూసి పాదయాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సౌత్ ఇండియా రాహుల్ గాంధీ యూత్ ఫోర్స్ నాయకుడు చీళ్ళ నాగేశ్వరరావు ,పసల ఏడుకొండలు ఇనపనూరి ప్రకాష్ ,గాలంకి భాస్కర్, ముద్దు ,జాని రతన్ కుమార్ పాల్గొన్నారు...

## పేదల కోసం పుట్టిందే సిపిఐ ,100 సంవత్సరాల సిపిఐ ఎన్నో త్యాగాల పోరాటాలుతో హక్కులు సాధించింది ఎర్రజెండా:సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఏపూరి లతా దేవి







**వేంసూరు మన ప్రజాప్రతినిధి న్యూస్ నవంబర్ 08.** ఎందరో త్యాగదనుల రక్తంతో 100 సంవత్సరాలు క్రితం ఏర్పడ్డ సిపిఐ ఎన్నో ఒడిదుడుకులు ఎన్నో త్యాగాలు ఎన్నో పోరాటాలు ఎన్నో హక్కులు సాధించిన ఘనత భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కి ఉందని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏపూరి లతా దేవి అన్నారు. సిపిఐ వేంసూరు జనరల్ బాడీ సమావేశం ఎస్కే రంజాన్ బి ,రామలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26వ తారీఖున కాన్పూర్లో భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పడిందని రేపు డిసెంబర్ 26 కి 100 సంవత్సరాలు అవుతుందని 2026 వరకు 100 సంవత్సరాల వారోత్సవాలు నిర్వహించినట్లు తెలిపారు దేశంలో సంపూర్ణ స్వతంత్రం కావాలని దున్నేవాడికే భూమి కావాలని భూమికోసం భుక్తి కోసం పీడిత జన విముక్తికోసం సిపిఐ పోరాడిందని రానున్న కాలంలో సిపిఐ ఆధ్వర్యంలో అనేక ప్రజా పోరాటం నిర్వహిస్తున్నట్లు అని తెలిపారు ఈ సందర్భంగా సిపిఐ 2025 సభ్యత్వం కామ్రేడ్ లతా దేవి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య జిల్లా నాయకులు పోటు కళావతి సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ సిపిఐ మహిళా సమాఖ్య సత్తుపల్లి డివిజన్ నాయకులు ఎస్కే రంజాన్ బి రామలక్ష్మి రావి నారాయణరావు వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు వెంకటమ్మ వేంసూర్ శాఖ కార్యదర్శి లాల్ మహమ్మద్ వైయస్ నాయకులు అజయ్ ఎస్కే సైదాబీ,ఎస్కే సలీమా ఎర్రవలి సత్యం ,వెంకటేశ్వరావు అంజమ్మ సరోజిని వెంకటేశ్వరరావు ప్రసాదు ఆయుష తదితరులు పాల్గొన్నారు

## సత్తుపల్లి బాలికల జూనియర్ కళాశాల నుండి రాష్ట్ర స్థాయి క్రీడలకు ముగ్గురు ఎంపిక




**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ నవంబర్ 08.** ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలో స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల నుండి అండర్ -19 రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనటానికి ఖమ్మం స్టేడియంలో సెలక్షన్స్ జరిగాయి, ఈ సెలక్షన్స్ లో సత్తుపల్లి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల కు చెందిన ముగ్గురు సెలక్ట్ కావడం జరిగింది, 1.బొర్రా కృష్ణవేణి (డిస్క్ త్రో మరియు జవిల్లింగ్ త్రో లో మొదటి స్థానం సాధించడం జరిగింది )2.సోడే కల్పన (వాకింగ్ లో మొదటి స్థానం మరియు జవిల్లింగ్ త్రో లో తృతీయ స్థానం సాధించాడం జరిగింది )3.కొమ్ముగిరి రమ్య (హనర్ త్రో లో మొదటి స్థానం సాధించడం జరిగింది )ఈ ముగ్గురిని కళాశాల ప్రిన్సిపాల్ డా " బి. భాగ్యలక్ష్మి, స్టాఫ్ లలితమ్మ, ప్రమీల,వనజ రాణి, కల్పన, సత్యనారాయణ,కృష్ణ వేణి,వెంకటేశ్వరరావు, జాబీనా, సంధ్య రాణి, ప్రియాంక,అభినందించారు.

## లింగారావు ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా





**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్..** దుద్దెడ స్వయంభు దేవాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు వాసరిలింగారావు అధ్యక్షతన ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం వెలికట్ట చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి రేవంత్ రెడ్డికి జన్మ దిన శుభాకాంక్షలు తెలుపుతూ పలువురికిపండ్లు, స్వీట్లను పంచి పెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల కోసం అనుక్షణం పాటుపడే వ్యక్తి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని కొనియాడారు, ప్రజలకు సేవ చేయాలనేదృక్పథంతో రాజకీయాల్లో అంచలంచెలుగాఎదుగుతూ నేడుతెలంగాణ ముఖ్యమంత్రిగా ఎదిగినందుకుహర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో మాట ఇచ్చినట్టుగా 6 గ్యారంటీల అమలు కు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని అన్నారు ముఖ్యమంత్రి బాటలో మేమంతా నడిచి ప్రజలచెంతకు గ్యారెంటీలను అందేలా కృషి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతుల నరేందర్ , కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు కొయ్యడ వెంకటేశంగౌడ్, సుదర్శన్ ,యూత్ అధ్యక్షులుబట్టపర్శరాములు,ఎస్సి సెల్ అధ్యక్షులు కొమ్ము మల్లికార్జున్,ఎర్రుల మల్లేశం,మల్లికార్జున్, దుద్దెడ మాజీ సర్పంచ్ మహాదేవ్ ,పిఎసిఎస్ డైరెక్టర్ బూర్గుల సురేందర్ రావు , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిన్న శ్రీను,పెద్దంకుల శ్రీకాంత్ గౌడ్,రుగు తిరుపతి, దొమ్మాట మహేష్, మెరుగు ప్రభాస్, ఎన్ ఎస్ యుఅధ్యక్షులు త్రినేష్, సిద్దులు,అంజయ్య, బుద్ధి రమేష్, బ్రహ్మం,వెంకట్, మద్దూరి శ్రీను,ఉప సర్పంచ్ రమేష్,నాగరాజు,అడ్వాకెట్ రాజు తో పాటు వివిధ గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

### సోషలిస్ట్ సమాజాన్ని నిర్మించటమే అమరవీరులకు అర్పించే నిజమైన నివాళి: సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు అమరలపూడి శరత్




**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ నవంబర్ 08.** భూమి, బుక్తి, దేశ విముక్తి కోసం సాగిన పోరాటంలో అమరులైన వారి ఆశయా సాధన కోసం సోషలిస్టు సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని సిపిఐ ఎమ్ ఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి శరత్ అన్నారు. శుక్రవారం గుడిపాడు లో జరిగిన అమరవీరుల వర్ధంతి సభ ల సందర్భంగా మండల నాయకులు %ఎ%. శ్రీను అధ్యక్షత న జరిగిన సదస్సు లో వారు పాల్గొని వారు మాట్లాడుతు పెట్టుబడి దారి దోపిడీ సమాజాన్ని ఓడించి కార్మిక, కర్షక కష్టాజీవుల స్త్రీ ల సమాన హక్కు ల కోసం ఉద్యమాలను ఉదృతం చేయాలనివారు అన్నారు. ప్రజలపై జరుగుతున్న పెట్టుబడిదారీ దోపిడిని , భూస్వామి పెత్తందార్ల అణిచివేత దోపిడీ నీ ఓడించాలని వారు అన్నారు. దేశంలో జరుగుతున్న దోపిడి విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న విప్లవకారులను వేల మందిని హత్య చేసారని నేడు కూడా పెట్టుబడి దారి భూస్వామ్య వ్యతిరేక విధానాలకు పోరాడుతున్న విప్లవకారులను కాల్చి చంపుతున్నారని వారు అన్నారు. వీటి మీద ఎటువంటి న్యాయ విచారణ లేకుండా చేస్తున్నారనీ కోర్టు లను పాలకులకు అనుకూలంగా ఉపయోగించుకుంటున్నారని వారు అన్నారు. దేశ సంపాదను ఆదానికి, అంబానికి తాకట్టు పెడుతున్నారని వారు అన్నరు.విప్లవ ఉద్యమం లో రామనర్సయ్య, చంద్రాపుల్ల రెడ్డి, బత్తుల వెంకటేశ్వరరావు,రాయల సుభా చంద్రబోస్, డి. వి కృష్ణ, దొరన్న,ఎల్లన్న, చంద్రశేఖర్, లాంటి ఎంతో మంది అమరాత్వం పొందరిని వారు అన్నారు.వారి ఆశయ సాధనకోసం కృషి చేయాలని వారు అన్నారు.ఈ కార్యక్రమం లో దుర్గ, చెల్లమ్మ, రజిని, రంగమ్మ,సీత, వెంకటలక్ష్మి, పాల్గొన్నారు.

## సింగరేణిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**- ముఖ్య అతిథులుగా పాల్గొన్న జనరల్ సెక్రటరీ త్యాగరాజన్ , ఏరియా ఉపాధ్యక్షులు రజాక్**

**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ నవంబర్ 08.** స్థానిక సత్తుపల్లి పట్టణం లోని సింగరేణి కిష్టారం ఓపెన్ కాస్ట్ మైన్ లో ఐ.ఎన్.టి.యు.సి ఫిట్ సెక్రటరీ బాలాజీ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా జనరల్ సెక్రెటరీ త్యాగరాజన్ , కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ పాల్గొని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా కిష్టారం ఓసి ప్రాంగణంలోని శ్రీ కనకదుర్గ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కిష్టారం ఓసి ఉద్యోగులు ఏర్పాటు చేసినటువంటి కేక్ కటింగ్ చేసి సింగరేణి ఉద్యోగులందరి తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ఇండిపెండెంట్ గా రాజకీయ ప్రస్థానం మొదలై 2006 లో జడ్పిటిసి గా , 2007 లో ఎమ్మెల్సీ గా , 2009 లో ఎమ్మెల్యే గా , 2018 లో ఎంపీ గా , 2021 కాంగ్రెస్ పార్టీ పి.సి.సి అధ్యక్షులుగా పార్టీ బాధ్యతలు తీసుకొని తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాట్లు కీలక పాత్ర పోషించారని కాంగ్రెస్ అధిష్టానం నమ్మకంతో రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు అప్పగించారని కొనియాడారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పరిపాలనలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి , రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు బట్టి విక్రమార్క , రాష్ట్ర సమాచార , రెవెన్యూ , గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్ట రాఘమైదాయానంద్ మరియు కోల్ బెల్ట్ ప్రజా ప్రతినిధుల సహాయ సహకారాలతో సింగరేణి సంస్థ అద్భుతమైన పురోగతిని సాధించిందని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో సింగరేణి సంస్థ విస్తరించి ఉన్న జిల్లాలలో నిరుద్యోగ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా సింగరేణి సంస్థలో ప్రైవేట్ ఓబీ రిమూవల్ కంపెనీలలో స్థానికులకు 80 % ఉద్యోగాలు ఇప్పించే విధంగా యాజమాన్యం నుంచి సర్క్యులర్ ఇప్పించడం జరిగిందని తెలియజేశారు. అదేవిధంగా సింగరేణిలో నూతనంగా 441 ఉద్యోగులకు నియామక పత్రాలు అందజేశారని , మార్చి నెల నుండి ఇప్పటివరకు సుమారుగా 786 మంది కి కారుణ్య నియామక పత్రాలు



అందజేశారని తెలియజేశారు. గతంలో ఎన్నడు లేని విధంగా కాంట్రాక్ట్ కార్మికులకు 5,000 రూపాయలు దసరా కానుకగా ప్రకటించి సుమారు 30 వేల కుటుంబాల్లో ఆనంద ఉత్సాహాన్ని కలగజేశారని తెలియజేశారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువత కోసం సింగరేణిలో వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రం మందమర్రి , రామగుండంలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు.స్థానికంగా ఉన్న సమస్యలపై మాట్లాడుతూ కిష్టారం ఓపెన్ కాస్ట్ మైన్ లో కంపెనీ మిషనరీని ప్రవేశపెట్టి , కంపెనీ మిషనరీ తో మాత్రమే బొగ్గు ఉత్పత్తి చేయాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. అనంతరం కిష్టారం ప్రాజెక్ట్ ఆఫీసర్ నరసింహారావు , మేనేజర్ రామకృష్ణ లను కలిసి ఉద్యోగుల పల సమస్యలపై చర్చించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి బ్రాంచ్ నాయకులు తీగల క్రాంతికుమార్ , బట్టి విక్రమార్క , నాగ ప్రకాష్ , పోగుల నాగేశ్వరరావు ( ఫిట్ సెక్రటరీ జె.వి.ఆర్ సి.హెచ్.పి ) ఎండి.అశ్వక్ , డి.శ్రీనివాస్ , పోశం శ్రీనివాస్ , కలవల శ్రీనివాస్ , ఎండి.అఫ్రోజ్ , కాప హేమంత్ , అవునూరు రాజేశ్వరరావు , రాంసాగర్ , బాలయోగి , నరసింహారాజు , సిహెచ్ శ్రీధర్ , గడల రాజశేఖర్ , అక్బర్ పాషా , ఎం.రాజశేఖర్ , మేడిపల్లి బాలరాజు , నజీర్ , జి.శ్రీనివాస్ , మోగిని అన్వర్ , జే.బద్రు , జితేందర్ రెడ్డి , వామనమూర్తి , చంద్రశేఖర్ , ఎదునూరి హరి , కార్తీక్ , భవాని భ్రమరాంబ , ఏం.పిచ్చయ్య , సర్వే నరేష్ , కమల్ పాషా , కొంగ కొమురయ్య , నరసింహ , స్వామి , బాజీ సాహెబ్ మరియు ఇతర ముఖ్య నాయకులు , ఉద్యోగులు , డి.ఎల్.ఆర్ కార్మికులు పాల్గొన్నారు.

## జే.వి.ఆర్ - సి.హెచ్.పి లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ నవంబర్ 08.** స్థానిక సత్తుపల్లి పట్టణం లోని సింగరేణి జే.వి.ఆర్ - సి.హెచ్.పి లో ఐ.ఎన్.టి.యు.సి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆదేశాల మేరకు ఫిట్ సెక్రటరీ పోగుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి పుట్టినరోజు కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఫిట్ సెక్రటరీ నాగేశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా పరిపాలనలో రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ సహకారాలతో సింగరేణి సంస్థ ఎంతో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం , ఐ.ఎన్.టి.యు.సి యూనియన్ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ సహాయ సహకారాలతో , ఉద్యోగుల లాభాల వాటా, కారుణ్య నియామకాలు , నూతన ఉద్యోగాలు , ప్రైవేట్ ఓబీ రిమూవల్ కంపెనీలలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు ఇప్పించడం , ఉద్యోగులకు కోటి రూపాయల వరకు ఉచిత ప్రమాద బీమా , సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయడం లాంటివి జరిగిందని తెలియజేశారు. భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో సింగరేణిలో నూతన బొగ్గు బావులు సాధించే దిశగా ఐ.ఎన్.టి.యు.సి యూనియన్ కృషి చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి నాయకులు జనగాం శ్రీనివాస్ , ఎన్వి కృష్ణారెడ్డి , రామకృష్ణ , చంద్రశేఖర్ , రమేష్ , కళ్యాణ్ , ప్రవీణ్ , తిరుపతి , మోహన్లాల్ , కోరి , దుర్గాప్రసాద్ , విజయరాజు , రవీందర్ , కళ్యాణ్ , రామ్ చందర్ , రమేష్ , నాగయ్య , వెంకటేశ్వర్లు , శ్రీనివాస్ , నవీన్ , గోపి , ప్రభాకర్ , నగేష్ , నాగేందర్ ఇతర ముఖ్య నాయకులు , డి.ఎల్.ఆర్ కార్మిక సోదరులు , ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఐ.ఎన్.టి.యు.సి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు





**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ నవంబర్ 08.** స్థానిక సత్తుపల్లి పట్టణం లోని సింగరేణి జే.వి.ఆర్ ఓసి లో కొత్తగూడెం ఏరియా ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆదేశాల మేరకు ఫిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో బ్రాంచ్ కార్యదర్శులు బట్టి విక్రమార్క , తీగల క్రాంతి కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొని తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా పరిపాలనలో రాష్ట్ర ముఖ్యమంత్రి , కోల్ బెల్ట్ ప్రజా ప్రతినిధుల సహాయ సహకారాలతోసింగరేణి సంస్థ ఎంతో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం , ఐ.ఎన్.టి.యు.సి యూనియన్ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ సహాయ సహకారాలతో , కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగం పొందే నిరుద్యోగ యువకులకు 35 నుండి 40 సంవత్సరాల వరకు వయోపరిమితి పెంచడం , ఉద్యోగుల లాభాల వాటా, కారుణ్య నియామకాలు , నూతన ఉద్యోగాలు , ప్రైవేట్ ఓబీ రిమూవల్ కంపెనీలలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు ఇప్పించడం , ఉద్యోగులకు కోటి రూపాయల వరకు ఉచిత ప్రమాద బీమా , కాంట్రాక్ట్ ఉద్యోగులకు దసరా కానుకగా 5000 ఇప్పించడం , సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. ఐఎన్టీయూసీ యూనియన్ సంస్థ పరిరక్షణ , ఉద్యోగుల సంక్షేమం , ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలను కాపాడే విషయంలో , నూతన హక్కులను సాధించే విషయంలో ఎల్లప్పుడు కార్మికుల పక్షాన పోరాడుతుందని తెలియజేస్తూ భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో సింగరేణిలో నూతన బొగ్గు బావులు సాధించే దిశగా ఐ.ఎన్.టి.యు.సి యూనియన్ కృషి చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి నాయకులు బ్రాంచ్ నాయకులు నాగ ప్రకాష్ , సీనియర్ నాయకులు చెన్నకేశవరావు , అసిస్టెంట్ ఫిట్ కార్యదర్శిలు కోటి , సురేష్ , ఐ.వి.రెడ్డి , నాయకులు రత్నాకర్ , రామస్వామి , రాము , మురళీకృష్ణ , నరేందర్ , ఆజాద్ , సత్యనారాయణ , కిషన్ రావు , కుమార్ , రమేష్ , ఆవుల శీను , రాజారాం , చల్ల శీను రవిశంకర్ , పొట్టి కిరణ్ , రఫీ , రాజు , రవి బాబు , మాటేటి శ్రీనివాస్ ,రమేష్ , ఏ.వి రావు , అనిల్ ఇతర ముఖ్య నాయకులు , ఉద్యోగులు డి.ఎల్.ఆర్ కార్మిక సోదరులు పాల్గొన్నారు.

## జవహర్ నగర్ లో ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 56వ జన్మదిన వేడుకలు





**మనప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ జవహర్ నగర్** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌ "శ్రీ ఏనుముల రేవంత్ రెడ్డి గారి 56 వ జయంతి సందర్భంగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకలకు ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి హాజరై 56 కిలోల భారీ కేకును కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు డిక్షనరీ పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ శాంతి కొటేశ్ గౌడ్ , కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ మహిళా నాయకులు ,కార్యవర్గ సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు లబ్ధిదారులకు అందజేత బిఆర్ఎస్ నాయకులు



**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్..** తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో సిఎంఆర్ఎఫ్ చెక్కులు లబ్ధిదారులకు అందజేస్తున్న మాజీ సర్పంచ్ మల్లమారి రవీందర్, ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ సున్నం భాస్కర్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కాశిరెడ్డి మహిపా ల్ రెడ్డితో కలిసి లబ్ధిదారులైన సున్నం పోషవ్వ 16 వేలు, చిలుముల కొండవ్వ12 వేల రూపాయలను లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ మండలానికి సంబంధించిన ప్రజలు ఎవరైనా అనారోగ్యం బారిన పడి ప్రైవేట్ ఆసుపత్రిలో డబ్బులు ఖర్చు పెట్టి వైద్యం చేయించుకుని మమ్ములను సంప్రదిస్తే సీఎంఆర్ ఎఫ్ ద్వారా వారి కుటుంబానికి ఆర్థిక సాయం కోసం కృషి చేస్తామని అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని బిఆర్ఎస్ పార్టీ నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ వంగ శ్రీనివాస్ గౌడ్, వార్డు సభ్యులు సాదు పల్లి కనుక సేన, పిట్ట రాములు, పాండు గౌడు, రాజు, కిష్టయ్య పాల్గొన్నారు.

# సంపాదకీయం

## విద్యా,వైద్యరంగాలపై నిర్లక్ష్యం తగదు !

అందరికీ ఉచిత విద్య, వైద్యం అన్నది ఎండమావిగానే మారుతోంది. ఈ రంగాలపై బడ్జెట్ కేటాయింపులు పెంచి బలోపేతం చేద్దామన్న ఆలోచన ఏ ప్రభుత్వానికి ఉండడం లేదు. అదితెలంగాణ కావచ్చు, ఎపి కావచ్చు..విద్యావైద్యరంగాలను అంటరానివిగా చూస్తున్నారు. ఈ రెండు రంగాల బలోపేతంతో వ్యవస్థను మార్చవచ్చు. ప్రజల్లో సామాజిక పరివర్తన తీసుకుని రావచ్చు. కానీ ఏ ప్రభుత్వం కూడా అలా చేయడం లేదు. సర్కార్ బళ్ల గొప్పదనం గురించి పదేపదే చెబుతున్న సిఎం రేవత్రెడ్డి ఇందుకు తగ్గట్లుగా అడుగులు వేయడం లేదు. మేధావులను సంప్రదించడం లేదు. ప్రజలతో చర్చించడం లేదు. గురుకులాల వల్ల తల్లి దండ్రుల ప్రేమకు పిల్లలు దూరం అవుతున్నారంటున్న సిఎం రేవంత్ వీటిని మార్చే అవకాశం ఉన్నా అలా చేయడం లేదు. నిజానికి గతంలో ఉజ్వలంగా వెలిగిన ప్రభుత్వ స్కూళ్లు ఎందుకు వట్టి పోతున్నాయో పట్టించుకోవడం లేదు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఒకనడా గ్రామాల వైద్య సేవలను తీర్చేవి. కానీ ఇప్పుడవి కనుమరుగు అయ్యాయి. ప్రతి గ్రామంలో స్కూళ్లను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేస్తే తప్ప గ్రామాలు బలపడవు. అందిరీకి, విద్య, ఆరోగ్యం అందడం లేదని ప్రభుత్వం గుర్తించడం లేదు. పాఠశాలలను అన్నరకాలుగా బలోపేతం చేసి, అక్కడ చదువుకుంటున్న విద్యార్థులకు అల్పాహారం, మధ్యాహ్న భోజన వసతి కల్పించినట్లు అయితే ఏ సమస్యా రాదు. స్కూళ్లను అన్ని విధాలుగా పటిష్టం చేయకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న 28 సమీకృత గురుకులాల ఏర్పాటు పథకం ద్వారా విద్యారంగం బలోపేతం అవుతుందన్న మాటల్లో నిజం లేదు. పాఠశాల స్థాయిలో విద్యను బలోపేతం చేయడం మాని ఇలాంటి గురుకులాలతో అందరికీ విద్యను అందచేయడం సాధ్యం కాదు. ఓ రకంగా చెప్పాలంటే ప్రభుత్వం అందరికీ సమాన విద్య అనే బాధ్యతల నుంచి వైదొలగడంగానే చూడాలి. కేవలం ఈ గురుకులాలతో కాంట్రాక్టర్లను బతికించడం తప్ప మరోటి కాదు. అవే డబ్బులతో గ్రామాల్లో ఉన్న స్కూళ్లను పరిశుభ్రంగా ఉంచుతూ వసతులు కల్పిస్తే అంతకు మించిన సౌకర్యాలు అక్కర్లేదు. ఇంచుమించు గత పదేళ్లుగా కేసీఆర్ అనుసరించిన సామాజిక గురుకులాలకు రేవంత్ ప్రవేశ పెడుతున్న పథాకానికి పెద్దగా తేడాలేదు. గత పదేళ్ళుగా గురుకులాల పేరుతో కేసీఆర్ చేసిన విద్యారంగ విధ్వంసానికి పాల్పడ్డారు. గురుకులాల్లో ఎలాంటి సౌకర్యాలు కల్పించకుండా ప్రచారార్భాటాలతో మభ్య పెట్టారు. వాటి ఫలితమే ఇప్పుడు చూస్తున్న సమస్యలు. గురుకులాల్లో ఫుడ్ పాయిజనింగ్ మొదలు అన్ని సమస్యలు కెసిఆర్ ప్రభుత్వం కారణంగా చెప్పుకోవాలి. తొలుత కేసీఆర్ కేజీ టూ పీజీ అంటూ ఊదరగొట్టారు. ప్రచారం చేసి తుస్సుమనిపించారు. ఈ క్రమంలో అసలు విద్యను పక్కనపెట్టి కుల ప్రాతిపదికన గురుకులాల ఏర్పాటు చేయడం మూలంగా ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. కులాల వారి విద్య వల్ల పిల్లల్లో విభేదాలు రావడం సహజంగానే ఉన్నాయి. కులమతాలకు అతీతంగా అందరికీ విద్య అన్నది కేవలం పాఠశాలల ద్వారానే సాధ్యం. దీనిపై ప్రభుత్వాలు శ్రద్ధ పెట్టడం లేదు. తెలంగాణ ఏర్పడ్డ తరవాత కూడా నేటికీ ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులు లేక వెలవెలబోతున్నాయి. ప్రైవేట్ విద్యాసంస్థలు గ్రామాల్లోకి చొచ్చుకు వచ్చాయి. ఊరూరా కాన్వెంట్ స్కూళ్లకు పంపడం అలవాటు చేసుకున్నారు. మరోపక్క గురుకులాల్లో తాత్కాలిక ప్రాతిపదికన సిబ్బందిని నియమించి సరైన విద్యా సామర్థ్యాలు అందించడంలో విఫలం కావడం కారణంగా అవి కూడా కళ తప్పాయి. మరోపక్క ప్రభుత్వ పాఠశాలల్లో సరైన సంఖ్యలో విద్యార్థులు లేక అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తరగతి గదుల్లో కాలక్షేపం చేసే పరిస్థితి కనిపిస్తోంది. ఈ పరిస్థితిని గతంలో విమర్శించిన కాంగ్రెస్ నేతలు ఇప్పుడు అధికారంలోకి వచ్చాక అయినా దృష్టి పెట్టలేదు. గ్రామాల్లో ఉన్న బడుల్లో సౌకర్యాలు కల్పించి, విద్యార్థుల సంఖ్య పెంచడానికి చర్యలు తీసుకోవాల్సిందిపోయి, ఈ సమీకృత గురుకులాల ఆలోచన చేయడం ద్వారా మొత్తం వ్యవస్థనే ధ్వంసం చేస్తున్నారు. స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ పేరుతో ఏవో వేళ్ళ మీద లెక్కపెట్టే పాఠశాలల్ని ప్రారంభించి అంతర్జాతీయ ప్రమాణాల పేరుతో వంచన చేస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయాలతో విద్యారంగం మరీ కుదేలవడం ఖాయం. పెద్ద సంఖ్యలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల మూతపడడానికి ఇవి తోడ్పడతాయి. విద్యా హక్కు చట్టానికి తూట్లు పొడిచేందుకే పాలక పక్షాలు ఇలాంటి కసరత్తులు అన్నీ చేస్తున్నాయన్న భావన కలుగుతోంది. ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీల మూలంగా గ్రామీణ పేదలు, మురికి వాడల ప్రజలు, సామాజికంగా వెనుకబడిన వర్గాల వారికి ఎందరికి న్యాయం జరుగుతుందీ అనేది ప్రశ్నార్థకమే!? మెరిట్ ప్రాతిపదికన ఏ కొద్దిమందికో అంతర్జాతీయ ప్రమాణాల భ్రమలో విద్యను అందిస్తామని చెప్పి మెజారిటీ వర్గాలకు అన్యాయం చేయడమే జరుగుతుంది. లక్షలాది సంఖ్యలో ఉన్న ప్రభుత్వ విద్యార్థులను గాలికొదిలి తెలివైన వారిని కొందరిని ఎంపిక చేసి మరింత మెరుగైనవారిగా మారుద్దామన్న ప్రయత్నాలు మాత్రం జరుగుతాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ పాఠశాలల స్థితిగతులను మారుస్తామని ప్రకటనలు ఇచ్చారు. ఆ మేరకు నిబద్ధత కలిగిన ఆకునూరి మురళి లాంటి మాజీ ఐఏఎస్ అధికారిని చైర్మన్‌గా, తెలంగాణా రాష్ట్రంలో విద్యారంగంలో ఎంతో అనుభవం ఉన్న మేధావులను కమిటీ సభ్యులుగా విద్యా సలహా మండలిని నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. అంతవరకు బాగానే ఉంది. మరి ఆ కమిటీ సిఫార్స్ లేకుండా విద్యార్థుల సంఖ్యను ఎలా పెంచగలుగు తుందన్నది చెప్పాలి. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ పద్దతో నడవడం మాని, ప్రజలకు అవసరపడే, అందుబాటులో ఉండే స్కూళ్లను బలోపేతం చేయాలి. అలాగే ఆరోగ్యశ్రీతో పనిలేకుండా వైద్యరంగాన్ని బలోపేతం చేయాలి.

## పండ్ల బుట్టను అందించి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం :** తెలంగాణ రాష్ట్ర ప్రజా ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని శుక్రవారం ఉదయం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డి తో కలిసి పండ్ల బుట్టను అందించి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి

## గడ్డి అన్నారం వ్యవసాయ పండ్ల మార్కెట్ లో ఘనంగా ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు




**ఇబ్రహీంపట్నం :**ప్రత్యేక కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసి సీఎం రేవంత్ ఫోటోకి క్షీరాబిషేకం చేసిన మార్కెట్ పాలకవర్గం. .రైతులురైతుల పాలిట నవ వైతాళికుడు మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు...రైతు రుణమాఫీ చేసి రైతు పక్షపాతి గా నిలిచిన రైతు బాంధవుడు ప్రజా ప్రభుత్వంలో ప్రజల కోసం తపించే మనిషిగా ప్రజా అభివృద్దే ధ్యేయగా ముందుకు సాగుతున్న గొప్ప నాయకుడు మన ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు.చిలుక మధుసూదన్ రెడ్డితెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి 55 వ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని గడ్డి అన్నారం వ్యవసాయ పండ్ల మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి అద్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకులు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మార్కెట్ పాలకవర్గం సభ్యులు రైతులు వర్తకులు కలిసి మార్కెట్ ఆవరణలో ప్రత్యేక కేక్ కట్ చేసి మహిళలకు పండ్లు పంపిణీ చేపట్టడం జరిగింది.అదేవిధంగా మార్కెట్ అభివృద్ధికి దోహదపడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాబిషేకం చేయడం జరిగింది..ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ పండ్ల మార్కెట్ చైర్మన్ శ్రీ చిలుక మధుసూదన్ రెడ్డి మరియు వైస్ చైర్మన్ బాస్కర చారిమార్కెట్ డైరక్టర్లు జైపాల్ రెడ్డి ..అంజయ్య..మేకం లక్ష్మి..మచ్చేందర్ రెడ్డి..రఘుపతి రెడ్డిగణేష్ నాయక్ నరసింహ..బండి మధుసూదన్ రావునవరాజ్‌గోవర్ధన్ రెడ్డి..వెంకట్ గుప్తాఇబ్రహీం తో పాటు మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ లోని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులతో కలిసి శ్రీశైలం గౌడ్ కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ బొంగు నూరి ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ టి లక్ష్మారెడ్డి, ఓరుగంటి కృష్ణ గౌడ్, మోతె శ్రీనివాస్ యాదవ్, బండి శ్రీనివాస్ గౌడ్, రాఘవేందర్ గౌడ్, గుమస్తా మధుసూదన్, తోకల శ్రీను, లాల్ మహమ్మద్, షాకీర్ , తోఫిక్, అరుణ్ కుమార్, శంకర్, రమేష్ మంజూల్కర్ ,కిషోరి, దేవి, రవి గుప్తా, రామిరెడ్డి, రంగనాథ్, వెంకటేశ్వర్ రెడ్డి, నరేందర్ గౌతమ్ రాయ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పలువురు నాయకులు, పలు కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, ప్రజలు మర్యాదపూర్వకంగా కలిసి, వివిధ కాలనీలలో సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. పలు వినతులు స్వీకరించిన మాజీ ఎమ్మెల్యే వాటి పరిష్కారం కోసం, కాలనీల అభివృద్ధి కోసం సత్వర చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. పలువురు మాజీ ఎమ్మెల్యే పలు శుభకార్యాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలు అందజేశారు.

## శ్రీ లక్ష్మి నరసింహ్మా స్వామి దర్శనం



**ఇబ్రహీంపట్నం:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ .ఎనుముల .రేవంత్ రెడ్డి గారి పుట్టినరోజు సందర్భంగా .. యాదగిరి గుట్ట లో శ్రీ లక్ష్మి నరసింహ్మ స్వామి దర్శనం మరియు తదనతరము మూసి ప్రక్షాళన కోసము వలిగొండ సంగము గ్రామంలో చేపడుతున్న మూసి పునరుజ్జీవన యాత్రకు బయలు దేరిన ఇబ్రహీంపట్నం నియోజకవర్గము యాచారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులూ మాజీ ఎంపీపీ శ్రీ రాచర్ల . వెంకటేశ్వర్లు గారు , మండల పార్టీ అధ్యక్షుడు మస్కు . నర్సింహ్మా, మాజీ వైస్ ఎంపీపీ గజ్జి రామకృష్ణ యాదవ్ , జిల్లా అధికారప్రతినిధి వరికుప్పల . సుధాకర్ , కిసాన్ సెల్ మండల ప్రెసిడెంట్ పాండు రంగారెడ్డి, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గౌరారం .వెంకట్ రెడ్డి , నాయకులూ రవీందర్ రెడ్డి తదితర నాయకులు వెళ్లడం జరిగింది .

### యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ్మస్వామి వారిని శుక్రవారం గౌరవనీయ రాష్ట్ర ముఖ్య మంత్రి పుట్టినరోజు సందర్భంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ్మస్వామి స్వామి వారిని దర్శించుకున్నారు.

**యాదగిరిగుట్ట :** రాష్ట్ర ముఖ్య మంత్రి తో పాటు , పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,టూరిజం సినిమా టోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ,ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మాల్ రెడ్డి రంగారెడ్డి.సీ ఎస్ శాంతి కుమారి,ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి, యమ్ పీ లు చామల కిరణ్ కుమార్ రెడ్డి, దేవాదాయశాఖ కమీషనర్ హనుమంత్ కె. జండగే జిల్లా కలెక్టర్ హనుమంతరావు , రాచకొండ సి పి సుధీర్ బాబు వేద పండితులు, అర్చకులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ముందుగా స్వామి వారి పుష్కరిణి వద్ద స్నాన సంకల్పన గావించారు. అఖండ జ్యోతి దీపారాధన సమర్పించారు. తూర్పు రాజగోపురం ద్వారా ముఖ్యమంత్రి,మంత్రులు ఆలయంలోనికి ప్రవేశించారు. ప్రధాన అర్చకులు, వేద పండితులు ఆలయ సంప్రదాయంతో పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ధ్వజ స్తంభం వద్ద మొక్కి తదుపరి స్వామి వారి అంతరాలయంలో అర్చన పూజలు నిర్వహించారు. దర్శనానంతరం గౌరవ ముఖ్యమంత్రి కి మహా మండపంలో వేద మంత్రాలతో వేదాశ్వీరచనం గావించడం జరిగింది. రాష్ట్ర దేవాయదాయ శాఖప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ ముఖ్య మంత్రి, మంత్రులను శాలువాతో సత్కరించారు. స్వామి వారి మెమొంటోను అందచేశారు. ఆలయ అనువంశిక ధర్మకర్త వారి ప్రసాదాన్ని అందచేశారు.


## మహిళల పట్ల జరుగుతున్న అఘాత్యాలపై.. అధికారుల సమీక్ష




**మనప్రజాప్రతినిధి//ఏర్పేడు మండలం,.** మహిళ ల పై జరుగుతున్న అఘాత్యాల పై చైల్డ్ మ్యారేజ్ లపై గ్రామమలలో గంజాయి బెల్ట్ షాప్స్ సమీక్ష కార్యక్రమం ను ఏర్పేడు మండలం గ్రామ మహిళ సంరక్షణ కార్యదర్శులు వెలుగు యాక్టివిటీ బేస్డ్ మేనేజ్మెంట్ వారితో సమీక్ష కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రేణిగుంట డి.ఎస్.పి. ఏర్పేడు సిఐ జయచంద్ర. ఏఎస్ఐ.ఎంపీడీవో సౌభాగ్యం. ఎంఈఓ.పాల్గొనడం జరిగింది.పై అధికారులు మాట్లాడుతూ మండల పరిధిలో ముఖ్యంగా చెడు వ్యసనాలు బాట పట్టకుండా గ్రామ మహిళ సంరక్షణ కార్యదర్శులు పాత్ర చాలా ముఖ్యమైనదని అధికారులు వివరించారు గ్రామాల్లో చెడు సంఘటన జరిగిన వెంటనే . సంబంధిత అధికారులు దృష్టికి తీసుకురావాలని ఇందుకు మనందరం కూడా కృషి చేయాల్సిన అవసరం ఉందని ఏర్పేడు మండలానికి మంచి పేరు తీసుకురావాలని మండలంలో ప్రజలందరూ కూడా ఇటువంటి మంచి కార్యక్రమాల్లో పాలు పంచుకోవాలని ఏర్పేడు మండల ప్రజలకు పిలుపునిచ్చారు .

# స్వామియే శరణం అయ్యప్ప

- భక్తిశ్రద్ధలతో చేపడుతున్న అయ్యప్ప స్వామి దీక్షలు
- ఏటా పెరుగుతున్న భక్తులు
- దెబ్బడగుడ అయ్యప్ప సేవ సమాజం , మకన్ గ్రామం లో ఘనంగా పడి పూజ
- పాల్గొన్న దెబ్బడగుడ సనిదన స్వాముల, వివిధ గ్రామాల స్వాములు
- కన్నె స్వామి కెంచూ అనిల్ స్వామి నివాసం లో ఘనంగా పడి పూజ





**మహేశ్వరం :** స్వామియే శరణం అయ్యప్ప అంటూ భక్తులు పెద్దఎత్తున మాలధారణకు సిద్ధమవుతు న్నారు. స్వామి శరణుఘోషల మధ్య దీక్షను స్వీక రించి కఠోర బ్రహ్మచర్యాన్ని అవలంబిస్తున్నారు. అయ్యప్ప స్వామి దీక్షతో సంపూర్ణ ఆరోగ్యం కలు గుతుందని భక్తులు పూర్తిగా విశ్వసిస్తారు. ఏటా హిందువులు పవిత్రంగా భావించే కార్తీక మాసంలో అయ్యప్ప స్వామి దీక్షను చేపడుతారు. అక్టోబర్, నవంబర్, డిసెంబర్ మాసాల్లో పెద్దఎత్తున అయ్యప్ప స్వామి దీక్షను స్వీకరిస్తున్నారు. అయ్య ప్పస్వాములు కార్తీక మాసంలో కఠోర దీక్షతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు. ఉదయం, సం ధ్యా వేళల్లో చన్నీటి స్నానాలు ఆచరించి ఒకపూట భోజనంతో నేలపై నిద్రించాలి. రుతు స్త్రీలు, శవ యాత్రలు ఎదురైతే వెంటనే తలస్నానం ఆచరించి అయ్యప్పస్వామికి హారతి ఇచ్చి శరణుఘోష చెప్పు కోవాలి. సూర్యుడు ఉదయించే వైపు మూత్ర విస ర్జన చేయరాదు. మాలధారణ చేసిన వ్యక్తి తన భార్యను అయినా సరే మాళికాపురోత్తమ్మ అంటూ పిలవాల్సి ఉంటుంది. అయ్యప్ప మాలధారణ చేయించే గురుస్వామిని భక్తితో పూజించాలి. షాబాద్ మండలంలో ఈ ఏడాది దాదాపు వేయి మందికి పైగా స్వాములు మాలధారణ చేయను న్నట్లు అంచనా. అంతేకాకుండా 41 రోజులు దీక్షను పూర్తి చేసిన భక్తులకు ఇరుముడిని గురుస్వామి కడ తారు. గురుస్వాముల ఆధ్వర్యంలో జరిగే అయ్య ప్పస్వామి మహాపడిపూజల్లో భక్తులు భజనా కార్యక్రమాలలో మునిగితేలుతారు. అయ్యప్ప కీర్తనలు ఎంతటి హేతువాదినైనా క్షణాల్లో భక్తి పారవశ్యంతో మునిగిపోయేలా చేస్తాయి.దీక్షతో కలిగే ఫలితాలు అయ్యప్ప దీక్ష స్వీకరించడంతో సమాజంలోని కులమత భేదాలు, పేద, ధనిక తారతమ్యాలు కని పించవు. దీక్ష సమయంలో ఉపవాసం ఉండడంతో జీర్ణ వ్యవస్థకు విశ్రాంతి లభిస్తుంది. దీనివల్ల ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఉపవాసాలతో రక్తం, జీర్ణవ్యవస్థ శుద్ధి అవుతాయి. శరీరంలో స్థాయికి మించిన కొవ్వు ఉంటే కరిగిపోతుంది. మనస్సును దుష్ట తలవంపుల నుంచి ప్రాపంచిక ఆందోళనల నుంచి దూరం చేసుకోలేని అన్ని భాగాలను ప్రభావితం చేస్తుంది. గంధం, కుం కుమ, విభూతి, తులసిమాల ధరించడంతో నాడీ వ్యవస్థ బాగా పనిచేస్తుంది. శరీర ఉష్ణోగ్రతను క్రమబద్ధీకరిస్తాయి. సామూహిక పూజలు, భజన లతో మానసిక రోగాలు తొలగిపోతాయి. ఈ యొక్క పడి పూజ లో స్వాములు శ్రీనివాస్ రావు, జంగారెడ్డి, నగేష్, విఘ్నేశ్వర రెడ్డి, సురేష్, శ్రీనివాస్, శ్రీరాములు, చెన్నారెడ్డి,విక్రమ్ రెడ్డి, రవీందర్, జైపాల్ రెడ్డి, మల్లేష్ ముదిరాజ్, జంగారెడ్డి,దయాకర్ రెడ్డి, శ్రీనివాస్, నరేష్, రాజు నాయక్, ప్రభాకర్ చారీ, నర్శిమ, సత్యనారాయణ, రాజేందర్ రెడ్డి, నర్శిమా, హేమంత్ రెడ్డి, రామకృష్ణ, ఎల్లయ్య, రమంజి, జైపాల్ నాయక్, రామకృష్ణ, నరేష్,వినోద్, నార్శిమ, మహేష్, అజయ్, మహేందర్ చారీ, లోకేష్ చారీ, దేవేందర్ రెడ్డి, ప్రవీణ్ నాయక్, ప్రవీణ్ నాయక్, చైతన్య, కెంచు అనిల్ కుమార్, చిన్న నాయక్, శ్రీకాంత్, శివనారయన, అరుణ్, ప్రకాష్ రెడ్డి, శివ, సునీల్, బాబు, శ్రీకాంత్ నాయక్, శివ కుమార్, రాఘవేందర్, మహేష్, అరవింద్, రాహుల్, రంజిత్, సిద్ధార్థ్, నరేష్, శేఖర్ మరియు వివిధ గ్రామాల స్వాములు పాల్గొన్నారు